# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023

KHAMMAM

పేజీలు : 12
PAGES




### మూడు గంటలు ఎట్టా సరిపోద్ది

కాంగ్రెసోళ్ల కాలంలో ఎవసాయం చేసి కరెంటు కోసం ఎన్ని కష్టాలు పడ్డామో రేవంత్‌రెడ్డికి ఏం తెలుసు. ఆయనవి బేకార్ మాటలు. ఇండ్లు వదిలి రాత్రి పొలాల దగ్గరే పడుకునేది. కంటికి నిద్ర ఉండేది కాదు. కరెంటు ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెలిసేది కాదు. మూడు గంటల కరెంటు గురించి రేవంత్ మాట్లాడ్డం మానుకోవాలి. లేకపోతే జనాలు ఆయనకి బుద్ధిజెప్తరు. సీఎం కేసీఆర్ సారుకు మా కష్టాలు తెలుసు. అందుకే ఎవరి మాటా లెక్కజేయకుండా ఫుల్ కరెంటిస్తుండు. అవసరమైనంత కరెంటు వినియోగించుకుంటున్నం. అప్పుడప్పుడు కరెంటోళ్లు కూడా వచ్చి చూసి పోతుంటరు. రిపేర్లు ఏమన్న ఉంటే చెప్పంగనే చేస్తరు.

**– అన్నబ్రోలు ఎలమందరావు, రైతు, పాండురంగాపురం, పాల్వంచ మండలం**

### కరెంటుతో బాగుపడ్డ బతుకులు



ఉమ్మడి పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియదు. ఎప్పుడైతే తెలంగాణ వచ్చిందో అప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతోపాటు పారిశ్రామిక రంగాలకు, చేతివృత్తిదారులకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్నది. రైతులతోపాటు మాలాంటి మెకానిక్‌లు, చేతివృత్తిదారులకు చేతినిండా పని దొరికింది. నిరంతర విద్యుత్ వల్ల రైతులు పొలాలకు నీరు అందించే మోటర్లు మరమ్మతుకు గురైతే వెంటనే పొలం వద్దకు వెళ్లి మోటర్‌ను బాగు చేసి ఇస్తున్నా. ఉమ్మడి పాలనలో మూడు గంటలు సరఫరా ఉండడం కనాకష్టంగా ఉండేది. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రైతులతోపాటుమేము కూడా తెల్లవార్లు కరెంటు కోసం తిప్పలు పడేవాళ్లం. పంటలు సైతం ఎండిపోయేవి. ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో ఆ పరిస్థితి లేదు.

**– కుందవరపు శ్రీనివాస్, మోటరు మెకానిక్, అశ్వారావుపేట**

# పడిగాపులు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎవుసం ఆగమాగం

# పాముకాట్లు మాకొద్దు !



**మూడు గంటల కరెంటు వద్దు.. కాంగ్రెస్ పాలనా వద్దు**

**తెలంగాణ వచ్చినంకనే కరెంట్ కష్టాలు తీరినయ్**

**పంటలకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ వస్తున్నది..**

**నాటి అగచాట్లు.. చీకటి రోజులు మళ్లీ వద్దంటున్న రైతులు**

"తెలంగాణ వచ్చినంకనే కరెంట్ కష్టాలు తీరినయ్.. పొలం దగ్గర ఎదురుచూపులు తప్పినయ్.. పంటలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంట్ అందుతున్నది.. ఇప్పుడు పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు లేవు.. కాలిపోయే మోటర్లు లేవు.. పాముకాట్లు.. పడిగాపులు.. కరెంట్ షాక్‌లు తప్పినయ్.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ ఏడు గంటల కరెంట్ ఇవ్వలే. ఇప్పుడు ఆ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయం ఆగమైతది.. రైతులు మళ్లీ కష్టాల పాలైతరు" అని రైతులు ఘంటాపథంగా చెప్తున్నరు. నాడు మోటర్లు కాలిపోతే.. వాటిని మరమ్మతులు చేసేందుకు టైం సరిపోయేది కాదు.. అర్ధరాత్రుళ్లు కూడా పొలం వద్దకు వెళ్లి రిపేర్ చేసేటోళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మోటర్ రిపేర్లు చాలా తక్కువైనయి.. అంటూ మెకానిక్‌లు వెల్లడిస్తున్నరు. - ఖమ్మం, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### కాంగ్రెసోళ్ల హయాంలో 'చీకట్లు'

పంటలకు పేరుకు రోజుకు ఏడు గంటల ఉచిత కరెంట్. ఉదయం మూడు గంటల కరెంట్ వచ్చిందంటే మళ్లా ఎప్పుడొస్తదో తెల్వదు. వస్తే వస్తది లేకపోతే లేదు. రైతులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని కరెంట్ కోసం ఎదురుచూసేవారు. రాత్రిళ్లు పొలం వద్దే జాగారం చేసేవారు. వచ్చే కరెంట్‌లో మళ్లా అప్ అండ్ డౌన్స్. మోటర్లు కాలిపోయేవి. వాటి మరమ్మతులకు రైతుల చేతిచమురు వదిలేది. ట్రాన్స్‌ఫార్మర్లు పోతే కరెంటోళ్లు పట్టించుకునేటోళ్లే కాదు. మళ్లా రైతులే చందాలు వేసుకుని రిపేర్ చేయించుకునేటోళ్లు. పాముకరిచిన రోజు, కరెంట్ షాక్ కొట్టి నాడు ఎంతోమంది రైతన్నలు ప్రాణాలు వదిలిండ్రు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డయి. పంటను కాపాడుకోవడానికి ఎంతో మంది రైతులు డీజిల్ మోటర్లు పెట్టి అప్పల పాలైన్రు. ఇలా చెప్పకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్నీ కటిక చీకట్లే.



10,11వ పేజీలో

### నేడు కాంగ్రెస్ నేతల 'కోతలు'..

పంటలకు 24 గంటల ఉచిత విద్యుత్తు దండగ. కేవలం మూడు గంటల కరెంట్ సరిపోద్ది. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే పంట అమాంతం తడుస్తది. కానీ లక్ష సొమ్ము పెట్టి మోటరు ఎవరు కొనిస్తరో, మోటర్‌కు అవసరమైన వైర్లు, పైపుల సరంజామా ఎవరు ఇస్తరో.. ఏ నాయకుడూ చెప్పడు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో విద్యుత్ కష్టాలు తీరుస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు కేవలం రోజుకు 5 గంటల కరెంట్ ఇచ్చి రైతులను అరిగోస పెడుతున్నది.

# సీఎం కేసీఆర్‌తోనే ఖమ్మం ప్రగతి

- అది కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ గెలవాలి
- అందుకోసం నియోజకవర్గ ప్రజలు నాకు మెజార్టీ ఇవ్వాలి
- బయటి వ్యక్తులెవరూ ఖమ్మంపై ఇంత ప్రేమ చూపించరు
- ఖమ్మం నగర ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్

12వ పేజీలో



రోడ్ షో అభివాదం చేస్తున్న మంత్రి పువ్వాడ

# మీ కళ్ల ముంగిట అభివృద్ధిని చూడండి



ఎర్రబోయినపల్లిలో ఎన్నికల ప్రచారంలో సండ్ర, మాజీ మంత్రి సంభాని

- నియోజకవర్గ ప్రగతి కోసం పనిచేసిన వాళ్లను ఆశీర్వదించండి
- కల్లూరు మండల ప్రచారంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు
- రాజకీయ అవకాశవాదుల పట్ల అప్రమత్తంగా ఉండండి: సండ్ర

12వ పేజీలో